# Press Clippings on 29.10.2014

## సాంకేతికతతో అవినీతికి అడ్డుకట్ట

### కేంద్ర విజిలెన్స్ మాజీ కమిషనర్ శ్రీకుమార్

**కుషాయిగూడ:** ప్రతి ఒక్కరూ పారదర్శకత, నైతిక విలువలకు కట్టుబడి ఉంటే అవినీతి అక్రమాలకు తావుండదని కేంద్ర విజిలెన్స్ మాజీ కమిషన్ ఆర్.శ్రీకుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్)లోని నలందా కాంప్లెక్స్‌లో 'విజిలెన్స్ చైతన్య వారోత్సవాలు' నిర్వహించారు. ముఖ్య అతిథి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో అవినీతిని అరికట్టవచ్చని చెప్పారు. అలాగే సంస్థల మనుగడకు విజిలెన్స్ విభాగం ఎంతో ప్రధానమన్నారు. విజిలెన్స్ విభాగం చేపట్టే బాధ్యతలు, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో ఈసీఐఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సూర్య ప్రకాష్, ఈసీఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సీహెచ్.వి.ఆర్.ఎస్.గోపాలకృష్ణ, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్.శ్రీ కుమార్

Eenadu

## సాంకేతికత ద్వారా అవినీతి దూరం

**కుషాయిగూడ, అక్టోబర్ 29 (టీ మీడియా):** నేడు కేంద్ర ప్రభుత్వ సంస్థయైన ఈసీఐఎల్ కంపేనీలో "విజిలెన్స్ అవేర్‌నెస్" వీక్ – 2014 కార్యక్రమాన్ని ఈసీఐఎల్ కంపెనీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఎం.సూర్యప్రకాష్ అధ్యక్షతన మంగళవారం నలంద కాంప్లెక్స్‌లో ఉ.11గంటలకు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ విజిలెన్స్ కమిషనర్, ఐపీఎస్ రిటైర్డ్ అధికారి ఆర్.శ్రీకుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థయైన ఈసీఐఎల్ కంపెనీ పారదర్శకత నైతిక విలువలను పాటించడం వలన కంపెనీ ఉత్పాదకతలో, అభివృద్ధిలో ముందుకు దూసుకు వెళ్తుందన్నారు. సాంకేతికతను ఉపయోగించడం వల్ల అవినీతిని ఎదుర్కోవచ్చన్నారు. తద్వారా అవినీతి రహిత సమాజాన్ని ఏర్పరచవచ్చన్నారు. ఈ విజిలెన్స్ అవేర్‌నెస్ కార్యక్రమాలు వారం రోజుల పాటు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీవిఓ సూర్య ప్రకాష్, సీహెచ్‌విఆర్ గోపాల కృష్ణ, ఈడి పి.విశ్వనాథ్, ఇంజినీర్లు, ఈసీఐఎల్ సిబ్బంది, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.శ్రీకుమార్

Namastey Telangana

## సాంకేతికతతో అవినీతిని అరికట్టవచ్చు

### విజిలెన్స్ రిటైర్డ్ కమిషనర్ శ్రీకుమార్

**ఉప్పల్:** సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా అవినీతిని అరికట్టవచ్చునని కేంద్ర ఓజిలెన్స్ (సీవీసీ) మాజీ కమిషనర్ ఆర్.శ్రీకుమార్ సూచించారు. విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా ఈసీఐఎల్ ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తమ చుట్టూ జరుగుతున్న అవినీతి కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రతి ఉద్యోగి స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. గతంలో సీవీసీ ఆధ్వర్యంలో బయటపెట్టిన అవినీతి కేసులను ఈ సందర్భంగా ఆయన ఉదహరించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు గుడి, బడి, ఆస్పత్రులలో జరుగుతున్న అవినీతికి సంబంధించి ఫొటోలను సోషల్ మీడియా ద్వారా పంచుకోవడం ద్వారా ప్రజల్లో చైతన్యం తేవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు వ్యక్తీకరించిన సందేహాలను ఆయన నివృతి చేశారు. ఈసీఐఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఎం.సూర్యకుమార్ అధ్యక్షతన నలంద భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సీహెచ్‌వీఆర్ఎస్ గోపాలకృష్ణ, పి.విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

Sakshi

## Vigilance Awareness Week

Former vigilance commissioner R Sri Kumar delivered a lecture on 'Combating Corruption - Technology as an enabler' at ECIL here on Tuesday as part of Vigilance Awareness Week-2014. M Surya Prakash, Chief Vigilance Officer, ECIL, also spoke on the occasion.

The New Indian Express




इलेक्ट्रॉनिक्स कॉर्पोरेशन ऑफ इंडिया लिमिटेड (ईसीआईएल) में आयोजित सतर्कता जागरूकता सप्ताह के कार्यक्रम में भ्रष्टाचार से मुक़ाबला-सक्षम प्रौद्योगिकी विषय पर व्याख्यान देते पूर्व केंद्रीय सतर्कता आयुक्त आर. श्रीकुमार। अवसर पर उपस्थित ईसीआईएल के अन्य अधिकारी।

Hindi Milaap